మృతుడి కుటుంబానికి హరీశ్‌రావు పరామర్శ

మహిపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, మే 3: సిద్దిపేట పట్టణానికి చెందిన బాసంగారి మహిపాల్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

జగదేవ్‌పూర్: పలుగుగడ్డలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్: బయ్యారంలో ప్రచారం చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు



రాయపోల్: దొమ్మాటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ పాలనలో కన్నీరే..

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, మే 3: కేసీఆర్ పాలనలో రైతులకు గోదావరి జలాలు పుష్కలంగా వచ్చాయని, 24గంటల పాటు కరెంట్ వచ్చిందని, కాంగ్రెస్ పాలనలో కన్నీరే మిగిలిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వేచరేణి,కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి, శబాష్‌గూడెంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల ముందుకు ఇచ్చిన ఆ గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రజలు బలం చేకూర్చాలని, అధిక సంఖ్యలో ఎంపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి జనగామ, చేర్యాల ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, ఐదు మాసాల్లో తన సొంత దవాఖాన నీలిమాలో ఆరు వేల మందికి ఉచితంగా వైద్యం, శస్త్ర చికిత్సలు చేయించానని గుర్తుచేశారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం పోరాటం చేస్తున్నానన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చేర్యాలకు రూ.10కోట్లు, జనగామకు రూ.25 కోట్లు మంజూరు చేయించానని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి రూ. 35కోట్లు తానే తీసుకువచ్చినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రైతుల పొలాలు ఎండబెట్టి వారికి రైతుబంధు ఇవ్వకుండా ఓట్ల కోసం దేవుళ్లపై ఒట్టు పెడితే ఓట్ల రావన్నారు. మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఏమైందన్నారు.ఎంపీపీ కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల రాజు, యాదగిరి, మాజీ సర్పంచ్‌లు దుర్గయ్య, కృష్ణవేణి, సంతోషి, స్వప్న, కిరణ్, ఉపసర్పంచ్ రాము, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పర్వతాలు, చందు, యూత్ ఇన్‌చార్జి అంజయ్య, రాష్ట్ర నాయకులు బాల్ నర్సయ్య, విజేందర్, నాయకులు రంజితాకృష్ణమూర్తి, జితేందర్‌రెడ్డి, మానస, పార్వతి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చంటి, యూత్ మండల అధ్యక్షుడు రాజేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

నారాయణరావుపేట, మే 3 : నారాయణరావుపేట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం మాజీ మంత్రి హరీశ్‌రావు నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, ఎంపీపీ బాలకృష్ణ అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ సంతోష్‌కుమార్, ఆలయ చైర్మన్ కిషన్, బీఆర్ఎస్ నేతలు ఎల్లారెడ్డి, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

హుస్నాబాద్, మే 3: ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ వేడుకలు హుస్నాబాద్‌లో శుక్రవారం జరిగాయి. సీపీఐ సీనియర్ నాయకుడు సత్యనారాయణ ఎర్రజెండాను ఆవిష్కరించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మల్లేశ్, భాస్కర్, వనేశ్, శ్రవంతి, గూడ పద్మ, అజయ్, గణేశ్, రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట: 24వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

గజ్వేల్: ముట్రాజపల్లిలో ప్రచారం చేస్తున్న చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు



మిరుదొడ్డిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యురాలు రాధారెడ్డి

హుస్నాబాద్‌టౌన్: ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకన్న తదితరులు

గులాబీ జోరు.. ప్రచార హోరు

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో దూసుకుపోతుండగా పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీలో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే 3



వర్గల్: వేలూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేటరూరల్: రాఘవాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్: కోహెడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు: మెటిపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మాణిక్యరెడ్డి



నారాయణరావుపేట: గుర్రాలగొందిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్కూక్: పాతూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

రాయపోల్: తిర్మాలాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

కోహెడ: వరికోలులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత రవీందర్‌రావు

దుబ్బాక టౌన్: దుబ్బాకలోని 14వ వార్డులో ఇంటింటి ప్రచారం..

ప్రారంభమైన హోం ఓటింగ్

- 85 ఏండ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు అవకాశం
- హోం ఓటింగ్ నిర్వహణకు 30 బృందాలు ఏర్పాటు

హోం ఓటింగ్‌ను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

సిద్దిపేట అర్బన్, మే 3: లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయలేని పరిస్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్ ద్వారా ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగుల కోసం అధికారులు వసతులు కల్పిస్తున్నప్పటికీ చాలా మంది ఓటుహక్కు వినియోగించుకోలేక పోతున్నారు. ఈ సమస్యను అధిగమించి.. లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా ఇంటి నుంచే ఓటువేసే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 482 మంది వృద్ధులు, 551 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. హోం ఓటింగ్ నిర్వహణ కోసం అధికారులు 30 బృందాలను ఏర్పాటు చేశారు.

1065 దరఖాస్తులు,
1033 మందికి అవకాశం

లోక్ సభ ఎన్నికల్లో 85 ఏండ్లకు పైబడిన వృద్ధులకు, 40 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసేందుకు ఫారం 12-డీ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో ఫారం-12 డీ ద్వారా వృద్ధులు 494 మంది దరఖాస్తు చేసుకోగా.. 482 మందికి అవకాశం కల్పించారు. ఇందులో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 153 మందికి, దుబ్బాక అసెంబ్లీ నుంచి 184 మందికి, గజ్వేల్ అసెంబ్లీ నుంచి 68 మందికి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హుస్నాబాద్ అసెంబ్లీ నుంచి 77 మందికి అవకాశం కల్పించారు. దివ్యాంగులు 571మంది దరఖాస్తు చేసుకోగా.. 551 మందికి అవకాశం కల్పించారు. ఇందులో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట నియోజకవర్గం నుంచి 183 మందికి, దుబ్బాక నుంచి 137 మందికి, గజ్వేల్ నుంచి 46 మందికి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హుస్నాబాద్ నుంచి 185 మందికి అవకాశం కల్పించారు.

కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు రేవంత్‌కు లేదు

చిన్నకోడూరులో మాట్లాడుతున్న ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి

నంగునూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, మే 3: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం చిన్నకోడూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశానికే సిద్దిపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి కొట్లాడారన్నారు. దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిపిన ఘనత కేసీఆర్, హరీశ్‌రావుకే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాపయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బీఆర్ఎస్ నేతలు చంద్రం, మధుసూదన్‌రెడ్డి, రమేశ్, రాజలింగం, రమేశ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో..

నంగునూరు, మే 3: సీఎం రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నంగునూరులో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. సిద్దిపేట పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఇష్టానుసారంగా మాట్లాడటం తగదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో దాన్ని కప్పిపుచ్చుకునేందుకు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంకట్‌రెడ్డి, మల్లయ్య, సారయ్య, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్‌గౌడ్, కృష్ణారెడ్డి, మల్లేశం, నర్సింగరావు, ఆనందం పాల్గొన్నారు.

రాజ్ భీంరెడ్డి సినీ రంగంలో ఉన్నతంగా రాణించాలి

సినిమా చూసిన అనంతరం విక్టరీ సింబల్ చూపుతున్న వంశీధర్‌రెడ్డి, అభిమానులు

హుస్నాబాద్, మే 3: హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన సినీనటుడు రాజ్ భీంరెడ్డి సినీ రంగంలో ఉన్నతంగా రాణించాలని బీఆర్ఎస్ నాయకుడు గవ్వ వంశీధర్‌రెడ్డి అన్నారు. రాజ్ భీంరెడ్డి హీరోగా నటించి, నిర్మించిన ది ఇండియన్ స్టోరీ సినిమా విడుదలై హుస్నాబాద్‌లోని వెంకటేశ్వర కళామందిర్‌లో శుక్రవారం ప్రదర్శిస్తుండగా అభిమానులు, ప్రేక్షకులతో కలిసి ఆయన సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామంచ రాజశేఖర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బాగుందని, మన ప్రాంతం నటుడు హీరోగా నటించిన చిత్రం ప్రేక్షకులకు నచ్చడం ఎంతో గొప్పతనమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కందుకూరి సతీశ్, రాజ్ భీంరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

విద్వేషకర పోస్టులు పెడితే చర్యలు

సిద్దిపేట అర్బన్, మే 3: సోషల్ మీడియాలో విద్వేషకర తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసి ఫొటోలు పెట్టినా, రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ శుక్రవారం తెలిపారు. ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఫొటోలు మార్ఫింగ్ చేస్తూ.. ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టవద్దని.. అలా పెట్టిన వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు వార్తలు పెట్టేవారిపై ఐటీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

రిజర్వేషన్లు తొలిగించేందుకు బీజేపీ యత్నం

మద్దూరు(ధూళిమిట్ట), మే 3: భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను తొలిగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యత్నిస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్, గొర్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం ధూళిమిట్ట మండలంలోని బెక్కల్‌లో భువనగిరి సీపీఎం అభ్యర్థి జహంగిర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాల పేరుతో ఓట్లు అడిగే వారికి ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. నిత్యం పేదల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, తిప్పారపు శ్రీనివాస్, పోతిరెడ్డి రాజు, చొప్పరి కనకయ్య, మల్లం మొగిలి, తిగుళ్ల కనకయ్య పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

రేబిస్‌లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్

మద్దూరు(ధూళిమిట్ట), మే 3: వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు. శుక్రవారం ధూళిమిట్ట మండలంలోని కూటిగల్, రెడ్యానాయక్‌తండా గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉపాధి కూలీలు ఉదయం త్వరగా పనులకు వెళ్లి కొలతల ప్రకారం పూర్తి చేసుకొని రావాలని సూచించారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం వరకు బయటకు వెళ్లవద్దని, తప్పనిసరిగా వెళ్లాలనుకునే వాళ్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేబిస్‌లో పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు, హమాలీ కార్మికులు, గ్రామస్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో మాధవ్‌జాదవ్ పంచాయతీ కార్యదర్శులు నవీన్, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ వసంత పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

గజ్వేల్, మే 3: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రామేశ్వర్‌సింగ్ అన్నారు. శుక్రవారం వంటిమామిడిలో చెక్‌పోస్టు, గౌరారం పోలీస్‌స్టేషన్, పాములపర్తి, వర్గల్, ములుగు పోలింగ్ కేంద్రాలు, జగదేవ్‌పూర్‌లో చెక్‌పోస్టు, గజ్వేల్‌లో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో ఎన్నికలను ప్రభావితం చేసే ఏఅంశాలైనా ప్రజల దృష్టికి వస్తే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఏదైన సమాచారాన్ని తెలియజేసేందుకు పోలీస్ ఎన్నికల అబ్జర్వర్ టెన్సింగ్ భూటియా సెల్: 9177299185 నంబర్‌కు ఫోన్‌చేసి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హరీశ్‌రావును విమర్శిస్తే సహించేదిలేదు

దుబ్బాకలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక, మే 3: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం దుబ్బాక బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రొట్టే రాజమౌళి, దుబ్బాక పట్టణ అధ్యక్షుడు పల్లె వంశీగౌడ్ మాట్లాడారు. హరీశ్‌రావుపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన సీఎం తన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ అథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, ఆసయాదగిరి, బాలకృష్ణ, కనకయ్య, నాయకులు మహేశ్, రమణ పాల్గొన్నారు.

నేడు దుబ్బాకలో బీఆర్ఎస్ రోడ్‌షో

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు చేపట్టిన రోడ్ షో విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. దుబ్బాక పట్టణంలో శనివారం రాత్రి ఏడు గంటలకు రోడ్ షో ఉంటుందన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

జగదేవ్‌పూర్, మే3: బైక్ ఢీకొని వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని తీగుల్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కందుకూరి వెంకటేశం(45) ప్రజ్ఞాపూర్ బార్‌అండ్‌రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు. శుక్రవారం బైక్‌పై ప్రజ్ఞాపూర్ వెళ్లే క్రమంలో ఎదురుగా వచ్చిన మరో బైక్ బలంగా ఢీకొట్టింది. దీంతో వెంకటేశ్ కింద పడడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఎదురుగా బైక్‌పై వచ్చి వ్యక్తికి తీవ్రగాయాలు కాగా అతడిని దవాఖానకు తరలించారు. మరోవైపు తీగుల్ నుంచి గణేశ్‌పల్లి వైపు వస్తున్న నర్సింహులు బైక్‌ను మరో బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి స్వల్పగాయాలు కాగా వారిని దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య అనిత, కూతురు, కొడుకు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు గౌసుల రమ, W/o. శివాజి, టెలికంనగర్, ప్రశాంత్‌నగర్ (గ్రా.పం), సిద్దిపేట మండలము మరియు జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన H.No. 18-19-47/2r నకు చెందిన ఖాళీస్థలం దీని యొక్క వైశాల్యం: 91 చ||గ||, సిద్దిపేట పట్టణం (పాత గ్రా||పం|| ప్రశాంత్‌నగర్) మరియు మండలం, సిద్దిపేట జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 03-05-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: ఽశ్రీ- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1, వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558